# సాయి దర్శన్

## 108 పుష్పాలమాల

## 2వ పుష్పము

2 ఓం శ్రీ సాయి - సత్య స్వరూపాయ నమః

1) నామ పారాయణ ప్రియుడు :

"సత్సుసాదుత్వాత్సత్య" : సజ్జనులకు మంచివాడు. గాన సత్యుడు. "శౌర్యాదికం సత్త్వమ స్యేతివాసత్వవాన్" శౌర్యము మున్నగు బలము గలవాడు సత్యవంతుడు. "సత్యస్యసత్యం" సత్యానికి సత్యస్వరూపుడు. "అవితథ రూపత్వాత్పరమాత్మా సత్యః" "సత్యంజ్ఞానమనంతం బ్రహ్మ" ఇతిశ్రుతేః నిత్యమైన వ్యర్థముగాని, యాత్మగలది గావున, పరమాత్మ సత్యుడనబడును. "మూర్తా మూర్తాత్మకత్వాద్వా" "సచ్చ త్యచ్చాభవత్" ఇతిశ్రుతేః క్ష్మశరీరము గలవాడును ఆ శరీరము లేనివాడుగను నున్నందున పరమాత్మ సత్యుడు. సదితి ప్రాణః తీత్యన్నం యమితిదివాకరః। తేన ప్రాణాన్నాదిత్య రూపత్వాద్వాసత్యః ॥ "సదితి ప్రాణాస్తీత్యన్నం యమిత్యసావాదిత్యః" ఇదిశ్రుతేః ప్రాణాన్నాదిత్య రూపము గలవాడు. సత్సుసాధుత్వాద్వాసత్యః సజ్జనులందు సాధువైనవాడు. అట్టి సత్యస్వరూపునకు నమస్కారము చేయుచున్నాను

2) కవీశ్వరుడు :

మానవులకు, పశువులకు నాలుగు విషయాలు మామూలుగా సమానముగా యున్నాయి. అవి ఆహార, నిద్ర, భయ, మైథునములు. కాని మానవుల విషయంలో ఒక విశేషముంది. అది విచక్షణా జ్ఞానము. అంటే ఇది మంచిదా, చెడ్డదా అని విచారించే శక్తి. అది మానవులకు మాత్రమే వుంది. పశువులకు లేదు. కాని ఇప్పటి మానవుడు,

ప॥ ఎట్టి విద్యలు, నియమములెరుగనట్టి
పక్షి జంతువు, పశువులు, పరమమైన
నీమమును బూని, జీవించనేర్చియుండ
తెలివిగలిగిన నరునకే తెలివిలేదే!

అని స్వామి దివ్యవాణి పలుకుతోంది. తెలివి అనగా జ్ఞానము (బిగీబిజీలిఖీలిరీ) మానవులలో క్షీణిస్తోంది. పక్షి, పశువులు నీతినియమములతో ఉంటున్నాయి. తెలివియున్న మానవులకు ఇది లోపిస్తోంది అని స్వామి ఆవేదన.

3) సకలతత్త్వ బోధకుడు - నాలుగు సోపానములు :

నాలుగు సోపానాల గురించి స్వామి ఈ విధముగా దివ్యబోధ చేసారు. "ఆత్మదర్శనము ఆశించే ప్రతి వ్యక్తి (1) ఇంద్రియ నిగ్రహము (2) మనోనాశనము (3) వాసనాక్షయము (4) జ్ఞానతత్త్వం ఈ నాలుగు సోపానాలు చేరవలసి వస్తుంది. కాని అనేకమంది మార్గమును సరిగా గుర్తించుకొనలేక మనోనిగ్రహమునకై ప్రయత్నిస్తూ వుంటారు. కొమ్మలను కొట్టిన చెట్టు చావదు. దాని మొదలు కొట్టవలసి వస్తుంది. మొదలు కొట్టినంత మాత్రమున నూ చావదు. తిరిగి వేళ్ళను కొట్టవలసి వస్తుంది. అప్పడే ఆ వృక్షము నిర్మూలమవడానికి వీలవుతుంది. కొమ్మలే ఇంద్రియములు, మొదలే మనస్సు, వేళ్ళే వాసనలు. కనుక ఇంద్రియ నిగ్రహము, మనోనాశనము, వాసనాక్షయము ఈ మూడింటిని సాధించినప్పడే ఆత్మతత్త్వ మనేది మనకు లభ్యమవుతుంది. దీనినే జాగ్రత్త, స్వప్న, సుషుప్తి అని వేదాంతమ నిరూపిస్తూ వచ్చింది. జాగ్రత్తయనగా మన ఇంద్రియములు తమతమ పనులను స్వేచ్ఛగా నెరవేర్చడం. ఇదే స్థూలదేహమని చెప్పబడుతూ వచ్చింది. స్వప్నావస్థయందు ఇంద్రియములన్నియు కూడా, సూక్ష్మ రూపము ధరించి ఇంద్రియములలో లీనమై యుంటాయి. దీనినే సూక్ష్మదేహమని వేదాంతము చెప్పతూ

వచ్చింది. మనస్సు అయిన సూక్ష్మదేహమే సమస్త ఇంద్రియములను తన సంకల్పము చేత సృజించుకొని, ఆ ఇంద్రియముల చేతనే తన కర్తవ్యములను తాను నివర్తింప చేసుకుంటుంది. నిద్రావస్థయందు సూక్ష్మమనే మనస్సు, కారణదేహమందు లీనమై అవస్థారహితమైన జడత్వము పొందుతుంది. ఈ అవస్థను వేదాంతము సుషుప్తి యవస్థగా నిరూపిస్తూ వచ్చింది. నాల్గవది మహాకారణము లేక తురీయావస్థ. ఈ మూడు అవస్థలకు కారణమైనది. ప్రమిద, నూనెవత్తి ఒకచోట వుంటేనే దీపాన్ని వెలిగించడం సాధ్యం. అట్లే ఇంద్రియ నిగ్రహం, మనోనాశనం, వాసనాక్షయంఏకం చేసినప్పడే ఆత్మజ్ఞానం పెరుగుతుంది.

4) జ్ఞానస్వరూపుడు

వేదవేద్యుడగు స్వామి బోధను గూర్చి ఉపనిషత్తుల్లో ఎట్లా వుంటుంది? మాండూక్యములో ఇట్లా చెప్పబడినది:

మం॥ జాగరితస్థానో బహిస్ప్రజ్ఞ సప్తాంగ ఏకోన నింశతి ముఖః
స్థూలభుక్ వైశ్వానరః ప్రధమపాదః ॥1॥

తా॥ ప్రథమ సోపానము లేక పాదము - జాగ్రద్దశయందుండు వాడు. ఆత్మకంటె వేరుగా బయలనుండు విషయములయందు ప్రజ్ఞగలవాడు, సప్తాంగములు గలవాడు పందొమ్మిది ముఖములు గలవాడు, శబ్దాది స్థూలవిషయములను అనుభవించువాడు, వైశ్వానరుడు అను పేరు గలవాడు.

మం॥ స్వప్నస్థానో అంతఃప్రజ్ఞ సప్తాంగ ఏకోనవింశతిముఖః
ప్రవివిక్త భుక్తైజసో ద్వితీయాపాదః ॥2॥

తా॥ ద్వితీయ సోపానము లేక పాదము - స్వప్నావస్థయందుండు వాడు, అంతః ప్రజ్ఞ (లోపలి తెలివి) గలవాడు, సప్తాంగములు గలవాడు, పందొమ్మిది ముఖములు గలవాడు, సూక్ష్మ విషయములను అనుభవించువాడు, తైజసుడను పేరు గలవాడు.

మం॥ యత్రసుప్తోన కంచన కామం కామయతే న కంచన స్వప్నం
పశ్యతితత్ సుషుప్తం సుషుప్తస్థాన ఏకీభూతః ॥
ప్రజ్ఞానఘన ఏవానందమయోః
ఆనంద భుక్ చేతోముఖః ప్రాజ్ఞ తృతీయ పాదః ॥ 3 ॥

తా॥ తృతీయ సోపానము లేక పాదము : ఆత్మ ఏ స్థానమునందు, నిద్రను పొంది ఏ కోరికను కోరక, ఏ స్వప్నమును చూడకయుండునో, అదియే సుషుప్తి స్థానము. జాగ్రత్స్వప్న స్థానములయందలి ప్రజ్ఞలన్నియు ఏకీభవించి యుండును. కనుక ఆనందమయుడు, ఆనందానుభవము గలవాడు, చిత్తము ముఖముగా గలవాడు, ప్రాజ్ఞుడు.

మం॥ ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏష అంతర్యామి
ఏష యోని సర్వస్య ప్రభావాప్యయౌహి భూతానామ్ ॥4॥

తా॥ ఈ ఆత్మయే సర్వేశ్వరుడు, సర్వజ్ఞుడు, అంతర్యామి, సర్వభూతముల యొక్క ఉత్పత్తి నాశముల యందు అన్నిటికినీ కారణభూతుడు.

మం॥ నాన్తః ప్రజ్ఞం న బహిష్ప్రజ్ఞనో భయతః ప్రజ్ఞం న ప్రజ్ఞా న
ఘనం నప్రజ్ఞం నా ప్రజ్ఞం అదృష్టం అవ్యవహార్యం
అగ్రాహ్యం అలక్షణం అచింత్యం అవ్యపదేశ్యం ఏకాత్మ
ప్రత్యయసారం ప్రపంచ ఉపశమం శాన్తం శివం అద్వైతం
చతుర్థం మన్యంతే స ఆత్మా స విజ్ఞేయః ॥5॥

తా॥ 4వ సోపానము లేక పాదము. ఇదే మహాకారణము లేక తురయావస్థ. తైజసుడు కాడు, విశ్వుడు కాడు. ఈ యిర్వురకు నడుమనుండువాడును కాడు, ప్రాజ్ఞుడును కాడు, ప్రజ్ఞుడును కాడు, అప్రజ్ఞుడును కాడు.

అయినను ఎట్టివాడనగా అదృశ్యుడు, వ్యవహరింపని వాడు, వాక్కున కందనివాడు, కర్మేంద్రియములకు అందని వాడు, చిహ్నము లేనివాడు. తలంచుటకు సాధ్యము కానివాడు, ఇట్టిదని నిర్ణయించి చెప్పటకు సాధ్యము కాని వాడు, ఏకాత్మయనెడి విశ్వాసమును సారమును గలవాడు, లోక వ్యాపారము లేనివాడు, శాంతుడు, మంగళ కరుడు, ఏకమై యుండువాడు. ఈ ఆత్మయే తెలిసికొనదగినవాడు. స్వామి చెప్పినట్లు ఈ అవస్థలను ప్రతిరోజు ప్రతివారు అనుభవిస్తూనే యున్నారు.

5) ప్రేమ స్వరూపుడు

స్వామి ప్రేమ స్వరూపుడు అంటారు. "భక్త రక్షణమే నా ధర్మము. పెక్కుమంది భక్తులను, ఒక్కనిని కాపా డుటకై, దుఃఖసాగరమున ముంచుట ధర్మమా?" యని నన్నొకరు ప్రశ్నించిరి. అట్టి కార్యము వలన యితరులకు కించిత్ బాధ కలిగినను లెక్కచేయను. శ్రీరామచంద్రమూర్తి తండ్రి ఆజ్ఞను పరిపాలించెనే గాని అయోధ్య ప్రజల దుఃఖమును శమింపజేయుటకు ప్రయత్నించెనా? నేనిట్లు భక్త రక్షణకు, కష్టములు సహించియైనా, చేసినపుడే భక్తులు నా ఆదర్శమును గ్రహించి, తామును అట్లే యాచరింతురు.

దివ్యలీల : ఒకప్పుడు స్వామి చిత్రావతి నదీతీర యిసుకలో నుంచి సృష్టించిన పటమును భక్తులు రామ నాధన్ దంపతులకు యిచ్చారు. అది అపూర్వ సృష్టి. ఆ పటములో షిర్డీబాబా, కృష్ణుడు, స్వామి, దేవతలు ఉన్నారు.

దివ్య చికిత్స : బాలాజీ అన్న కుర్రవానికి గిలక (Hernia) వ్యాధి వుంటే మందు సృష్టించి గిలక వున్నచోట రుద్ది దివ్యచికిత్సచే నయంచేసారు.

6) సకల జనప్రియుడు : (అశేషానందస్వామి)

స్వామి 1987 జనవరిలో అఖిల ఆంధ్ర సాధు పరిషత్తు (3 రోజులు జరిగింది)లో యిట్లా అన్నారు. "సాధన అనే మెట్లు ఎక్కకుండా ఆత్మస్వరూపమును చేరలేము. అంతరంగ బహిరంగ సాధన చేయాలి. ఫలాపేక్ష యుండ కూడదు. అందరినీ ప్రశాంతి నిలయము ఆహ్వానిస్తోంది. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారు సాక్షాత్ శ్రీవిష్ణు అవతారమూర్తులు. ప్రశాంతి నిలయమే వైకుంఠం, పరమపదం" అని తన అనుభూతిని వర్ణించారు.

దివ్యగాధ : క్రూరుడైన అంగులిమాలుడు బుద్ధదేవుని సంపర్కము వలన పరమసాధకుడుగా మారి పోయాడు. అట్లే స్వామి సంసర్గము వలన దురలవాట్లు వున్నవారు, త్రాగుబోతులు అనేకమంది మారిపోయి భక్తులయినారు.

7) స్తుతి ప్రియుడు :

భజన తరువాత గ్రంథపఠనము గాని, ఆధ్యాత్మిక ఉపన్యాసము గాని చేయవచ్చును. వీటి వలన హృదయా నందమునకు భంగము వచ్చినట్లైతే వాటిని మాని "సర్వేజనో సుఖినో భవంతు" అని ముమ్మారు పఠించి స్వామికి హారతి యిచ్చి "భక్తులకు నామ ప్రసాద మివ్వండి. అదే అత్యంత మధుర ప్రసాదము. విభూతి ప్రసాదమే చాలు"

అని స్వామి ప్రసాదము విషయంలో యాదేశమిచ్చారు.

దివ్యభజన : గోవింద మురారి । గోపాల మురారి ।
విఠల విహారి । పాండురంగ ॥గో॥
హృదయ విహారి । జయ గిరిధారి ।
(సత్య) సాయి మురారి । పాండురంగ ॥గో॥

8) వేదాంత వేద్యుడైన సాయిపరమేశ్వరుని శ్రుతి ఎట్లా స్తుతిస్తున్నది? కేనోపనిషత్తును చూడండి.

మం॥ శ్రోత్రస్యశ్రోతం మనసో మనో యద్వా చోహవాచం
స ఉ ప్రాణస్య ప్రాణః చక్షుః చక్షు రతి ముఖ్యంతి ధీరాః
ప్రేత్యాస్మాల్లోకా దమృతా భవన్తి (1-2)

తా॥ ఆ సాయి పరమేశ్వరుడు, శబ్దము వినుటకు సాధనమైన శ్రోత్రేంద్రియమునకు శ్రోత్రేంద్రియమై

యున్నాడు. అనగా శ్రవణ వ్యాపారమునకు నిమిత్తమాత్రుడైయున్నాడు. అంతఃకరణ వాక్కునకు, నిశ్చయముగా వాక్కుగా నున్నాడు. ప్రాణమునకు ప్రాణముగా నున్నాడు. నేత్రమునకు నేత్రమైయున్నాడు. అట్టి సాయి పరమేశ్వరుని తెలిసికొని, శ్రోత్రము మొదలగు యింద్రియములు వదలి అనగా సంసారము వదలి మరణము లేని ధీరులగుచున్నారు.

మం॥ నతత్ర చక్షుర్గచ్ఛతి నవాగచ్ఛతి నోమనో నావిద్మోనవిజా
నీమోద్యైత దనుశిష్యా దన్యదేవ ద్విదితా దదో అవిధితాదది (1-3)

తా॥ ఆ సాయి పరమేశ్వరుని దగ్గరకు నేత్రము పోవుట లేదు. వాక్కు పోవుట లేదు. దానిని మనము తెలుసుకొనలేము. ఆ సాయి తత్త్వము, యీ ప్రపంచము కంటెను, అవ్యాకృతము కంటెను వేరుగా నున్నది.

అందుచే స్వామి అంటారు "ఎంత గొప్ప సైంటిస్టు అయినా ఈ ప్రపంచములోని ప్రజలంతా ఎన్ని సంవత్సరములు తపస్సు చేసినా నన్ను తెలిసికోలేరు."

**ఓం తత్సత్**